ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 49 | సోమవారం 17-02-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..




# అధికారులూ.. తప్పు!

## ఒక్క తప్పు చేయమంటే..

## 3 తప్పులు చేద్దామనే అధికారులను చూస్తున్నా

**సమాజానికి ఇది మంచిది కాదు.. ఐఏఎస్ అధికారులు మంచి, చెడు చెప్పాలి**

**వారి పనితీరుపై ఏమాత్రం సంతృప్తిగా లేను.. ఏసీ గదులకే పరిమితం అవుతున్నారు**

**ప్రజల వద్దకు వెళ్తేనే సమస్యలు తెలుస్తాయి.. మాజీ ఐఏఎస్ పుస్తకావిష్కరణలో సీఎం**


**హైదరాబాద్, ఫిబ్రవరి 16:** ప్రభుత్వ అధికారుల వ్యవహార శైలిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అ?ధికారులు మంచీ చెడులపై సలహా చెప్పేవిధంగా ఉండాలని, రాజకీయ నేతలు ఇస్తున్న ఆదేశాల్లో తప్పొప్పులను ఎత్తి చూపాలని అన్నారు. కానీ, నేటి అధికారుల్లో ఈ వైఖరి కరువైందని, ఒక త ప్పు చేయమంటే.. మూడు తప్పులు చేద్దామనే అధికారులను చూస్తున్నానని వ్యాఖ్యానించారు. సమాజానికి ఇది మంచిది కాదన్నారు. ఆదివారం మాజీ ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణనాయుడు రచించిన 'లైఫ్ ఆఫ్ ఎ కర్మయోగి' పుస్తకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత అధికారుల వ్యవహారశైలి పట్ల తాను ఏమాత్రం సంతోషంగా లేనన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఏసీ గదుల నుంచి బయటకు రావడం మానేశారని, ఏసీ అనేది జబ్బేమోననిపి స్తోందని అన్నారు. అధికారులు ప్రజల వద్దకు వెళ్లినప్పుడే ప్రజా సమస్యలు అర్థమవుతాయని, ఆఫీసుల్లో కూర్చుంటే ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ప్రారంభమైన తన రాజకీయ పయనంలో చాలావరకు ప్రతిపక్షంలోనే ఉన్నానని, అప్పట్లో జిల్లా కలెక్టర్లు మారుమూల ప్రాంతాల్లో పర్యటించి ఆయా గ్రామాల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేవారని తెలిపారు. ఇప్పటికీ తాను గ్రామాలకు వెళ్లినప్పుడు.. ఎప్పుడో 20 ఏళ్ల క్రితం తమ గ్రామానికి వచ్చిన కలెక్టర్ గురించి అక్కడి ప్రజలు గుర్తు చేస్తుంటారని చెప్పారు. దీనిని బట్టి నాటి అధికారులు ప్రజలతో ఎలా ఉన్నారో, ఎలాంటి ముద్ర వేసుకున్నారో నేటి అధికారులు తెలుసుకోవాలని సూచించారు. గతంలో అధికారులు.. రాజకీయ నాయకులు ఏదైనా విషయాన్ని ప్రస్తావించినప్పుడు అందులోని లోటుపాట్లను, దాని వల్ల వచ్చే నష్టాన్ని చెప్పేవారని సీఎం రేవంత్ అన్నారు. చట్టవిరుద్ధంగా వెళితే భవిష్యత్తులో తలెత్తే సమస్యను వివరించేవారని, నాయకులను అప్రమత్తం చేస్తూ.. జరగబోయే పరిణామాలను గుర్తుచేసే వారని తెలిపారు. కానీ, ఈ రోజుల్లో అలా చెప్పడం తగ్గిపోయిందన్నారు. "ఇందుకు కారణమేంటో నాకు తెలియదు. కానీ, పొలిటికల్ ఎగ్జిక్యూటివ్‌ను సంతోష పెట్టాలనో లేక తనకు తాను సంతోషపడాలనో.. రాజకీయ నాయకులు తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్నీ అమలు చేస్తున్నారని అనుకుంటున్నా" అని రేవంత్ అన్నారు. ముఖ్యమంత్రి గానీ, మంత్రులు గానీ, వారి చదువు, అనుభవం వేర్వేరు కావచ్చునని, ఏమీ చదువుకోని వారికి విద్యాశాఖను కూడా ఇవ్వవచ్చని, పొలిటికల్ ఎగ్జిక్యూటివ్ జాబ్‌కు, వారి చదువుకు ఏమాత్రం సంబంధం ఉండదని పేర్కొన్నారు. అందుకే తమకు అవగాహన కల్పించడానికి సెక్రటేరియట్ బిజినెస్ రూల్స్ ప్రకారం అధికారులు అవసరమవుతారని తెలిపారు. వారు ఏ ఫైలు వచ్చినా.. అందులోని తప్పొప్పులను తమకు వివరించాలని అన్నారు.

**అలాంటి వారికి తప్పక గుర్తింపు ఉంటుంది..**

నిబద్ధత కలిగిన అధికారులకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని సీఎం పేర్కొన్నారు. పేదలకు సాయం చేయాలన్న ఆలోచన అధికారులకు ఉండాలని, అలాంటివారే ప్రజల మనసులో నిలిచిపోతారని చెప్పారు. ఆ దిశగా రాష్ట్రంలోని అధికారులు దృష్టి సారించాలని తాను కోరుకుంటున్నానన్నారు. కలెక్టర్లు, ఎస్పీలను తరచూ మాజీ అధికారులతో సదస్సుల ద్వారా కలుసుకునే అవకాశం కల్పించాలని సీఎస్ శాంతికుమారికి సూచించారు.

### టెక్స్‌టైల్ ఎగుమతుల్ని రూ.9లక్షల కోట్లకు

# పెంచడమే లక్ష్యం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** జౌళి ఉత్పత్తుల వార్షిక ఎగుమతుల్ని 2030 నాటికి ముందే రూ.9 లక్షల కోట్లకు పెంచడం ప్రభుత్వ లక్ష్యమని ప్రధాని మోదీ ప్రకటించారు. ఢిల్లీలో ఫిబ్రవరి 14 నుంచి 17వ తేదీ వరకు జరుగుతున్న భారత్ టెక్స్ కార్యక్రమానికి మోదీ ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టెక్స్‌టైల్ రంగానికి బ్యాంకులు సహకారం అందించాలని, తద్వారా ఉపాధి పెంచేందుకు సహకరించాలని కోరారు. ప్రపంచంలో ఆరో అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా ఉన్న భారత్ గతేడాది 7% వృద్ధి నమోదు చేసిందని చెప్పారు. ప్రస్తుతం రూ.3లక్షల కోట్లుగా ఉన్న వార్షిక ఎగుమతుల్ని 2030 నాటికి ముందే మూడింతలు రూ.9లక్షల కోట్లకు పెంచడం ప్రభుత్వ లక్ష్యమన్నారు.

### త్రిభాషా విధానం పేరుతో

# బ్లాక్ మెయిలా?

## కేంద్ర మంత్రిపై స్టాలిన్ ఆగ్రహం



**చెన్నై, ఫిబ్రవరి 16:** త్రిభాషా విధానాన్ని అంగీకరించకపోవడం వల్లే తమిళనాడుకు సమగ్ర శిక్షా అభియాన్(ఎసఎసఏ) ప?థకం కింద నిధులు విడుదల చేయలేకున్నామంటూ కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్ చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర సీఎం స్టాలిన్ మండిపడ్డారు. కేంద్ర మంత్రి వ్యాఖ్యలు రాష్ట్రాలను బ్లాక్ మెయిల్ చేసే ధోరణిలో ఉన్నాయని, రాష్ట్రానికి న్యాయపరంగా అందాల్సిన నిధులనే అడుగుతున్నామేగాని వారి సొంత ఆస్తులను అడగటం లేదని మండిపడ్డారు. రాష్ట్రాలన్నీ త్రిభాషా విధానానికి కట్టుబడి రాజ్యాంగం పరిధిలోకి రావాలని, అప్పుడే నిధులిస్తామని చెప్పడం గర్హనీయమని పేర్కొన్నారు. రాజ్యాంగంలో ఏ సెక్షన్‌లో త్రిభాషా విధానం ప్రస్తావన ఉందో మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చెప్పగలరా? అని ప్రశ్నించారు. రాష్ట్రాలన్నీ కలిస్తేనే కేంద్రం అని, విద్య ఉమ్మడి జాబితాలోనే ఉందనే విషయం కేంద్రమంత్రి మరచి పోయారని వ్యాఖ్యానించారు. కాశీలో శనివారం జరిగిన కాశీ తమిళ్ సంఘం సమావేశంలో ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ కేంద్రం ప్రతిపాదించిన నూతన విద్యావిధానాన్ని, త్రిభాషా విధానాన్ని అంగీకరిస్తేనే కేంద్రం నుంచి తమిళనాడుకు ఎస్ఎసఏ కింద నిధులు విడుదలవుతాయన్నారు. కేంద్రం ఎప్పుడూ తమిళ భాష చదవకూడదని చెప్పటం లేదని, మూడోభాషగా ఒక భాషను అంటే హిందీని అంగీకరించాలని ఒత్తిడి చేయకుండా ప్రతిపాదిస్తున్నదని అన్నారు. ఈ ఏడాది ఎస్ఎసఏ కింద తమిళనాడుకు రావాల్సిన రూ.2152 కోట్ల నిధులను కేంద్రం నిలిపివేసింది.

### స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్

# సత్తా చాటాలి

## యువజన నేతలు సైనికుల్లా పనిచేయాలి: మహేశ్‌గౌడ్



**మహేశ్వరం, ఫిబ్రవరి 16:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని, యువజన కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలని, సీఎం రేవంత్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం గట్టుపల్లి గ్రామంలోని ఓ గార్డెన్‌లో ఆదివారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ యువక్రాంతి పేరుతో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను ఆయన జెండా ఆవిష్కరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రయోజనాల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడవకముందే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు పేర్కొన్నారు. దేశంలో మోదీ శకం ముగిసిందని, ఇక భవిష్యత్ అంతా రాహుల్‌గాంధీదేనని పేర్కొన్నారు.

# మళ్లీ సంకెళ్లతోనే..

**తీరు మార్చుకోని అమెరికా.. మలి విడతలోనూ 228 మంది భారతీయులకు సంకెళ్లు వేసి వెనక్కి పంపిన అగ్రరాజ్యం**




**చండీగఢ్, ఫిబ్రవరి 16:** సరైన పత్రాలు లేకుండా అక్రమంగా అమెరికాకు వెళ్లిన 228 మంది భారతీయులను తాజాగా ఆ దేశం వెనక్కి పంపింది. శని, ఆదివారాల్లో రెండు విడతలుగా అమెరికా సైనిక విమానాల్లో వీరిని భారత్‌కు తీసుకొచ్చారు. పంజాబ్‌లోని అమృత్‌సర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆ విమానాలు ల్యాండ్ అయ్యాయి. తమ చేతులకు సంకెళ్లు వేసి, కాళ్లను గొలుసులతో బంధించి తీసుకువచ్చారని భారతీయ వలసదారులు వాపోయారు. విమానంలో ప్రయాణ సమయమంతా తమను ఇలాగే ఉంచారని, అమృత్‌సర్‌లో విమానం దిగిన తర్వాతనే సంకెళ్లు, గొలుసులు తొలగించారని చెప్పారు. తొలి విడతలో అమెరికా వెనక్కి పంపిన భారతీయులు కూడా ఇలాంటి ఆరోపణలే చేసిన విషయం తెలిసిందే. ట్రంప్ ప్రభుత్వం అక్రమ వలసదారులపై దేశ బహిష్కరణ చర్యల్లో భాగంగా తొలి విడతలో ఈ నెల 5న 104 మంది భారతీయులను సైనిక విమానం సీ-17లో వెనక్కి పంపిన సంగతి తెలిసిందే. రెండో విమానం 116 మందితో శనివారం రాత్రి 11.30 గంటలకు, మూడో విమానం 112 మందితో ఆదివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో అమృత్‌సర్‌లోనే దిగాయి. శనివారం దిగిన వారి వివరాలు పరిశీలించిన తర్వాత ఆదివారం సాయంత్రం ఇళ్లకు పంపారు. ఇక ఆదివారం దిగిన వారి వివరాలు పరిశీలించే ప్రక్రియ మొదలైంది. రెండో విడత విమానంలో 65 మంది పంజాబ్, 33 మంది హరియాణాకు చెందినవారు ఎక్కువగా ఉన్నారు. ఇక మూడో విమానంలో హరియాణాకు చెందిన 44 మంది, గుజరాత్‌కు చెందిన 33 మంది, పంజాబ్ నుంచి 31 మంది ఉన్నారు. ఇదిలా ఉండగా, రెండో విమానంలో వచ్చిన సిక్కుల్లో ఎవరూ తలపాగా చుట్టుకోలేదు. అందుకు అమెరికా అధికారులు అనుమతించలేదని సిక్కు వలసదారులు తెలిపారు. దీనిపై శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. చట్ట ప్రకారం అమెరికాకు తీసుకెళ్తామని చెప్పి, తమ వద్ద పెద్ద మొత్తంలో డబ్బు తీసుకుని ట్రావెల్ ఏజెంట్లు మోసం చేశారని వలసదారులు వెల్లడించారు. డైరెక్ట్ ఫ్లయిట్‌లో అమెరికాకు పంపిస్తామని ట్రావెల్ ఏజెంట్ నమ్మించి, 'డంకీ రూట్' ద్వారా తీసుకెళ్లారని పంజాబ్‌కు చెందిన దల్జీత్ సింగ్ చెప్పాడు. పిల్లల భవిష్యత్తు బాగుంటుందనే ఆశతో పొలాలు తాకట్టు పెట్టి కొందరు, పొలాలు, పశువులు అమ్మి మరికొందరు తల్లిదండ్రులు ఆ డబ్బుతో అమెరికాకు పంపారు.

**ఎయిర్‌పోర్టులోనే ఇద్దరి అరెస్ట్**

రెండో విడతలో అమెరికా నుంచి వచ్చినవారిలో ఇద్దరు యువకులు ఓ హత్య కేసులో నిందితులుగా ఉన్నారు. పంజాబ్‌లోని పటియాలా జిల్లా రాజ్‌పురాకు చెందిన సందీప్ సింగ్ అలియాస్ సన్నీ, ప్రదీప్ సింగ్‌లను పోలీసులు విమానాశ్రయంలోనే అరెస్ట్ చేశారు. 2023లో రాజ్‌పురా పోలీస్ స్టేషన్‌లో వారిపై హత్య కేసు నమోదైంది.

### అశ్వినీ వైష్ణవ్ రాజీనామా

# చెయ్యాల్సిందే!

## కాంగ్రెస్, టీఎంసీ, ఆర్జేడీ పార్టీల డిమాండ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్), రాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ) పార్టీలు పేర్కొన్నాయి. తొక్కిసలాట ఘటనకు బాధ్యత వహిస్తూ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. కేంద్ర ప్రభుత్వం, రైల్వేశాఖ నిర్లక్ష్యం వల్లే ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట జరిగిందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ ఘటనతో రైల్వేశాఖ వైఫల్యం మరోసారి బయట పడిందన్నారు. అశ్వినీ వైష్ణవ్ రాజీనామా చేయకుంటే కేంద్రమే ఆయనపై వేటు వెయ్యాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియ శ్రీనథే డిమాండ్ చేశారు. తొక్కిసలాట ఘటన రైల్వే శాఖ మూకుమ్మడి వైఫల్యానికి నిదర్శనమని ఆప్ ఆరోపించింది. మహా కుంభమేళాకు బయలుదేరిన ప్రయాణికులు తొక్కిసలాటలో చనిపోవడం బాధాకరమని ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ అన్నారు. కాగా, తొక్కిసలాట ఘటన దురదృష్టకరమన్న ఆర్జేడీ అధ్యక్షుడు లాలూప్రసాద్ యాదవ్.. అసలు మహా కుంభమేళాకు అర్థం పర్థం ఏమైనా ఉందా ?(కుంభ్ కా కోయి మతలబ్ హై.. ఫాల్తు హై కుంభ్) అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కుంభమేళాపై లాలూ చేసిన వ్యాఖ్యలను బీజేపీ, హిందూ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. లాలూ శవ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించాయి. మరోపక్క, తొక్కిసలాట ఘటనను కప్పిపుచ్చేందుకు కేంద్రం ప్రయత్నించిందని టీఎంసీ ఆరోపించింది. తొక్కిసలాటలో 18 మంది మరణించారనే వార్త తన హృదయాన్ని కలచివేసిందని పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ పేర్కొన్నారు. మహా కుంభమేళా వంటి కార్యక్రమాల కోసం మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

# అన్నను పొడిచి చంపిన తమ్ముళ్లు

## మేడ్చల్‌లో పట్టపగలు నడిరోడ్డుపై హత్య

**మేడ్చల్ టౌన్, ఫిబ్రవరి 16:** మద్యం మత్తులో ఇంటిల్లిపాదిని తిడుతూ నిత్యం నానాయాగి చేస్తున్న అన్నను అతని తమ్ముళ్లే చంపేశారు. కత్తులతో వెంబడించి విచక్షణారహితంగా పొడిచి నడిరోడ్డుపైనే అతని ప్రాణం తీశారు. మేడ్చల్ పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటనలో ఉమేశ్(30) అనే వ్యక్తి మరణించాడు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లా, మాసిరెడ్డి గ్రామానికి చెందిన గన్య.. మేడ్చల్



ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఉద్యోగరిత్యా భార్య, కుమారులు ఉమేశ్, రాకేశ్, కుమార్తెతో కలిసి గన్య మేడ్చల్‌లో నివాసముంటున్నాడు. గన్య పెద్దకొడుకు ఉమేశ్(30)కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, కుటుంబ కలహాల వల్ల మద్యానికి బానిసైన ఉమేశ్ మద్యం మత్తులో ఇంటికివచ్చి నిత్యం గొడవలు పడుతుంటాడు. అలాగే, ఆదివారం కూడా తప్పతాగి ఇంటికొచ్చిన ఉమేశ్.. తల్లి, భార్యను కొట్టడమే కాక ఇతర కుటుంబసభ్యులను దుర్భాషలాడాడు. దీంతో ఆగ్రహించిన అతని తమ్ముడు రాకేశ్, వారి బాబాయి కొడుకు లక్ష్మణ్‌తో కలిసి ఉమేశ్‌పై దాడి చేశాడు. వారి నుంచి తప్పించుకున్న ఉమేశ్.. మేడ్చల్ ఆర్టీసీ డిపో ముందున్న జాతీయ రహదారిపై పరుగులు తీశాడు. అయితే, ఉమేశ్‌ను అడ్డుకున్న రాకేశ్, లక్ష్మణ్ తమ వెంట తెచ్చుకున్న కత్తులతో అతనిపై విచక్షణారహితంగా దాడి చేసి పరారయ్యారు. దాదాపు 12 కత్తిపోట్లకు గురైన ఉమేశ్ ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఉమేశ్‌ను ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించాడని వైద్యులు వెల్లడించారు.

# బిజెపితోనే తెలంగాణ అభివృద్ధి

## రేవంత్ రెడ్డి సర్కారుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఫైర్



**హన్మకొండ తొలి సమయం ఫిబ్రవరి 16:**
కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏం చేసిందో సవివరంగా రాయాలని మీడియా ప్రతినిధులను తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రశ్నలు అడగడంతోపాటు వాటి వివరణ, నిజ నిజాలను కూడా రాస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక తెలంగాణ కోసం రూ. 10 లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు. మరో రూ. 10 లక్షల కోట్లు రుణాలరూపంలో ఇచ్చామన్నారు. రామగుండంలో రూ. 7వేల కోట్లతో యూరియా యూనిట్, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, జాతీయ రహదారుల కోసం రూ. 1.20 లక్షల కోట్లు, రూ. 80 వేల కోట్ల నిర్మాణం కొనసాగుతుందని, వరంగల్ స్మార్ట్ సిటీ పనులు, రామప్ప దేవాలయానికి రూ. 150 కోట్ల కేటాయింపు, యూనిస్కో గుర్తింపు, 40 రైల్వే స్టేషన్ల పునరుద్ధరణ, కొమురవెల్లి రైల్వే స్టేషన్, సమ్మక్క సారాలమ్మ దేవాలయ అభివృద్ధికి రూ. 1000 కోట్లు, ఎయిమ్స్ ఆసుపత్రికి నిర్మాణానికి రూ.1350 కోట్లు, హైదరాబాద్ నుంచి యాదగిరి గుట్ట వరకు ఎంఎంటీఎస్ కు పచ్చజెండా, ఎన్టీపీసీ 850 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, ఫ్లోటింగ్ యూనిట్, ఎరువులపై రూ. 60వేల కోట్ల సబ్సిడీ, కిసాన్ సన్మాన్ నిధి, గ్రామ పంచాయితీలకు రూ. 13వేల కోట్లు, ఇన్ కంట్యాక్స్ రూ. 12.75 లక్షల వరకు తగ్గింపు, జహీరాబాద్ లో ఇండస్ట్రీయల్ పార్కు, ఐదు కేజీల ఉచిత బియ్యం కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు.

**2018లో బీఆర్ఎస్ చంకలు గుద్దుకున్నారు..**
ఆదివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉదయం హనుమకొండలో విలేఖరుల సమావేశంలో ప్రసంగించి తెలంగాణకు ఏం చేశారనే వారి నోళ్లను ఆధారాలతో సహా నిరూపించి మూయించారు. ప్రాగా టూల్స్, ఐడీపీఎల్, హెచ్ ఎంటీ, ఆల్విన్ లాంటి అనేక సంస్థలు మూతపడ్డాయన్నారు. బయ్యారం సంస్థ స్థాపించాలంటే లాభమా? నష్టమా? అనే సర్వే ప్రకారం ముందుకు వెళతామన్నారు. బయ్యారంపై కేంద్రం ప్రకటన చేయలేదన్నారు. తామే ఏర్పాటు చేస్తామని 2018లో కేసీఆర్, కేటీఆర్, హరీష్ లు చంకలు గుద్దుకున్నారని చెప్పారు. వాస్తవంగా ఆ సంస్థ రావాలనే తనకూ ఉందని, కానీ స్టీల్ లభ్యత ఉండదని తెలిసిన తరువాత ప్రజల డబ్బును నష్టం చేయలేమన్నారు.

**బీజేపీకి సానుకూల ఫలితాలు..**
తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలు ఉపాధ్యాయ, పట్టభద్రుల మూడు ఎన్నికల్లోనూ బీజేపీ పోటీ చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మూడుస్థానాల్లో బీజేపీకి సుహృద్భావ వాతావరణం కనిపిస్తుందని ఉపాధ్యాయులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పట్ల పూర్తి వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. బీజేపీకి ఈ ఎన్నికలు పూర్తి సానుకూల ఫలితాలను ఇవ్వబోతున్నాయని తెలిపారు.

**అసంతృప్తి జ్వాలలు..**
బీఆర్ ఎస్ పట్ల వ్యతిరేకతతో గతంలో ప్రజలు మార్పు కావాలని కోరుకున్నారు. ఆ మార్పు రేవంత్ రెడ్డి ఉపన్యాసాలు, రాహుల్ ప్రసంగాలతో మభ్యపెట్టడం వల్ల అధికారంలోకి వచ్చారు. కానీ ఆ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్యారంటీలు, హామీలు అమలు చేయడంలో, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో హస్తం పూర్తి వైఫల్యం చెందింది. రైతులు, కూలీలు, మహిళలు, విద్యార్థులు, యువకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ అసంతృప్తి బాహాటంగానే వెళ్లగక్కుతున్నారు. బీఆర్ఎస్ కు పదేళ్లలో అసంతృప్తి రాగా, కాంగ్రెస్ ఏడాదిలోనే అసంతృప్తి సెగలు తగుతున్నాయి.

**మండలిలో అన్ని సమస్యలు లేవనెత్తుతాం..**
శాసనమండలి ప్రాధాన్యతను తగ్గించేలా బీఆర్ఎస్, కాంగ్రెస్ లు ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. సభ్యులందరినీ మూకుమ్మడిగా టీఆర్ఎస్ లో చేర్చుకున్నారు. లెజిస్ట్రేటివ్ కౌన్సిల్ ఉద్దేశ్యాలను దెబ్బతీశారు. ఈ కౌన్సిల్ ఉద్దేశ్యం ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను లేవత్తుతామన్నారు. సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మక సూచనలతో రాజ్యాంగ నిర్మాతలు లెజిస్ట్రేటివ్ కౌన్సిల్ కు రూపకల్పన చేశారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల కోసం, స్థానిక సంస్థల ఉద్యోగుల కోసం అదనపు అవకాశాలను కల్పించారు. వీరి నేతృత్వంలో లెజిస్ట్రేటివ్ కౌన్సిల్ లో శాసనసభ చట్టం చేసి పంపిస్తే దానిపైన మరింత లోతుగా విశ్లేషణ పంపిస్తే వాటిపైన విద్యావంతులు మరిన్ని సూచనలు చేసి ప్రభుత్వానికి పంపించేవారన్నారు. ఈ రోజు ఆ పరిస్థితి లేదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను శాసనమండలి ద్వారా నెరవేర్చాలని మూడు స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని ఉద్యమకారులు, జేఏసీలో పనిచేసిన సంఘాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతునిస్తున్నారు వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

**బీజేపీ విజయం..**
సర్వోత్తం రెడ్డి వరంగల్, ఖమ్మం నుంచి పోటీ చేస్తున్నారని అన్ని సంఘాలు, ఉపాధ్యాయులు అభిమానించే వ్యక్తి అని అన్నారు. బీజేపీ అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ నుంచి కొమురయ్య ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. పట్టభద్రుల నియోజకవర్గం నుంచి అంజిరెడ్డి పోటీ చేస్తున్నారు. ప్రజలు, పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఆశీస్సులతో విజయం సాధిస్తామన్నారు.

**నిస్సహాయ స్థితిలో కాంగ్రెస్..**
వందరోజుల్లో ఆరుగ్యారంటీ అమలు సంవత్సరం పూర్తి అయినా కాంగ్రెస్ వైఫల్యం చెందిందన్నారు. రైతాంగ, నిరుద్యోగులు, విద్యారంగం ఏ ఒక్కటి అమలు చేయలేని నిస్సాహాయ స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. ప్రతీ వారానికి ఒకసారి వైఫల్యాలను మళ్లించేందుకే ప్రజల్లో వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకొని కొత్త అంశాల వైపు మళ్లిస్తూ సీఎం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

**ఢిల్లీ పర్యటనలో మర్మం ఏమీ లేదు.. బీజేపీపై విమర్శలు తప్పా..**
ప్రతీవారం ఢిల్లీకి వెళ్లడమే సీఎం రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని అక్కడి రాహుల్ మాటలను ఇక్కడకు మోసుకువచ్చి మోదీ, బీజేపీలపై విమర్శలు చేయడం తప్ప ఆయన చేపట్టే పర్యటనల్లో మర్మం ఏమీ లేదన్నారు. తెలంగాణ ప్రజలు అనేకమంది సీఎంలను, మంత్రులను చూశారని, పోలీసు నిర్బంధాలను, తూటాలను ఎదుర్కొని తెలంగాణ సాధించుకున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి హామీలను తుంగలో తొక్కేలా వైఫల్యాల నుంచి తప్పించుకుంటున్నారని అన్నారు.

**హామీలపై నిలదీస్తాం..**
శాసనమండలిలో అడుగడుగునా కాంగ్రెస్ హామీలను నిలదీస్తాం, ప్రశ్నిస్తామని ఇప్పటివరకు ఆ పార్టీకి ఇచ్చిన సమయం ఎప్పటికో పూర్తయి పోయిందని విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాల ప్రకటన, ఫీజు రీయింబర్స్ మెంట్, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కు జీతాలు ఇవ్వలేని, బోధన కల్పించలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. టీచర్లు రిటైర్మెంట్ అయితే బెనిఫిట్స్ అందించలేని పరిస్థితుల్లో ఉందన్నారు. వేతన సవరణ కమిటీ ఇంతవరకూ ప్రభుత్వం దృష్టిలో ఆలోచించలేదన్నారు.

**బీఆర్ఎస్, కాంగ్రెస్ రాష్ట్రాన్ని దివాళా తీయించాయి..**
నరేంద్ర మోదీ ప్రభుత్వం డీఎలు ఎప్పటికప్పుడు అందిస్తుందన్నారు. కానీ ఈ రాష్ట్రంలో అతీగతీ లేదన్నారు. బీఆర్ఎస్ అప్పు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించి కుటుంబం అంతా దోచుకున్నదని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే దిశలో పాలిస్తుందన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు అప్పుల పాలు చేశాయన్నారు. భూములు అమ్ముదాం, అప్పులపైనే ప్రభుత్వానికి దృష్టి ఉందని, హామీలు ఎలా అమలు చేస్తారని నిలదీశారు. ఈ ప్రభుత్వాలకు ఒక కార్యాచరణ ప్రణాళిక, రోడ్ మ్యాప్ లేదన్నారు. ఎక్కువ రోజులు ఆరోపణలు, విమర్శలు చేసినంత మాత్రాన తెలంగాణ ప్రజల కడుపు నిండదన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు.

రాష్ట్రంలో దయనీయ పరిస్థితిలో ఈ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. బీజేపీ ఉపాధ్యాయులకు, పట్టభద్రుకు, ప్రజలకు అండగా ఉండాలనే మూడు స్థానాల్లో పోటీ చేస్తుందన్నారు. పట్టింపు, సానుభూతి, అండగా ఉండే శక్తి ఉందని అందుకే తాము పోటీలో ఉన్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఏ ఒక్క బీసీ సంఘమైన కాంగ్రెస్ వేసిన సర్వేకు ఆమోదం తెలిపారా?అని ప్రశ్నించారు. బీజేపీ కులగణనను సమర్థిస్తుందన్నారు. బీజేపీ ఎప్పుడైనా బీఆర్ఎస్ తో కలిసిందా? అని అడిగారు. తాము కుంభకోణాలు, అవినీతిని ఎప్పటికీ సహించబోమన్నారు. ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు.

# పండితాపురంలో ఘనంగా లింగమంతుల స్వామికి బోనాల వేడుకలు

**ఆటపాటలతో సంప్రదాయ నృత్యాలతో మొక్కులు చెల్లించిన**

**కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య, చిత్తారు సింహాద్రి యాదవ్**

**తొలిసమయం, ఇల్లందు ఫిబ్రవరి, 16.**
కామేపల్లి మండలం పండితాపురంగా, బండిపాడు రాయి గూడెం గ్రామాల యాదవులంతా సమిష్టిగా ప్రతి ఇంటిలో బోనాలు వండుకొని ఆటపాటలతో సాంప్రదాయ నృత్యాలతో, ఆడ మగ వయోభేదం లేకుండా ప్రతి ఒక్కరూ గ్రామ శివారులోని సీత బంధం వాగు దగ్గర ఉన్న లింగమంతుల స్వామి గుడి దగ్గర కు ఊరేగింపుగా వెళ్లి బోనాలు చెల్లించారు. యాదవులు తమ బంధువులను



స్నేహితులను పిలుచుకొని ప్రతి ఏటా నిర్వహించే ఈ పండుగ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కొంత జ్వరం తో ఉన్నప్పటికీ, యాదవులను ఉత్సాహపరుస్తూ పాల్గొన్న ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దురాజ్ పల్లి లో జరిగే పెద్దగట్టు లింగ మంతుల జాతర ప్రారంభమయ్యే రోజు న ప్రతి ఏటా గంగమ్మని, లింగమంతుల స్వామికి మొక్కులు చెల్లించడం గ్రామంలో అనాదిగా, ఆనవాయితీగా వస్తుందని, ఈ సాంప్రదాయాన్ని తరతరాల నుండి నిర్వహించడం జరుగుతూ ఉందని, మొక్కులు చెల్లించడం జరుగుతుందని, ప్రతి గ్రామం సస్యశ్యామలంగా ఉండాలని, పల్లెలు పచ్చగా కళకళలాడాలని, జల సమృద్ధి మెండుగా ఉండాలని ప్రతి ఒక్కరూ సంతోషంగా హాయిగా గడపాలని కోరుకుని మొక్కుతున్నట్లుగా మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం చాలా పెద్ద ఎత్తున జాతరను తలపిస్తుందని, ఇంత మంచి కార్యక్రమం చేస్తున్నందుకు, గ్రామస్తులు ను అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ అభినందించారు. ఈ సందర్భంగా గంగమ్మకు, లింగమంతుల స్వామికి ఉమ్మడిగా గొర్రెపోతులు బలి ఇచ్చి మొక్కులు చెల్లించారు. 100 కుటుంబాలకు పైగా ఉన్న యాదవులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొని హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జునరావు, చేతుల నాగేశ్వరరావు, బండారు ప్రభాకర్, మొరిమేకల కోటయ్య తుప్పాతి రవికుమార్ , గ్రామ పెద్దలు బానోతు నరసింహ నాయక్, శీలం పుల్లయ్య మేకపోతుల మహేష్, బండి లక్ష్మీనర్సు, భూక్య నాగేంద్రబాబు, బండిపాడు మేకల మల్లికార్జునరావు, కానబోయిన వెంకటనారాయణ అల్లిక బక్కయ్య, చింతల పెద్ద వెంకయ్య, కేతబోయిన రాంబాబు, అరి పిన్ని వెంకటేశ్వర్లు, సోమనబోయిన నాగేశ్వరరావు,చింతల చిన్న వెంకటేశ్వర్లు చింతల వెంకమ్మ, ఎర్రగడ్డ చంద్రయ్య ఎర్రగడ్డ గురవయ్య, కంప సాటి ఉపేందర్ అల్లిక ఉపేందర్ సత్తి చిట్టిబాబు, చిన్నబోయిన సత్యం చిన్నబోయిన వీరబాబు,, సత్తి సైదులు బరిగల లింగయ్య, చిన్నబోయిన కృష్ణ చిన్న బోయిన నాగేశ్వరరావు మేకల కృష్ణ కేతబోయిన లాలయ్య, కానబోయిన బిక్షం మరియు మహిళలు, యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## దుర్గమ్మ దేవి ఆశీర్వాదం తీసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 16**
పెద్దవంగర మండలం గంట్లకుంట గ్రామంలో గ్రామ దేవత దుర్గమ్మ పండగకి హాజరై అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు వీరి వెంట ముఖ్య కార్యకర్తలు పార్టీ నాయకులు గ్రామ నాయకులు తాజా మాజీ వార్డు మెంబర్లు సర్పంచులు మాజీ జెడ్పిటిసి ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొలి సమయంతో తొర్రూరు ఫిబ్రవరి 16**
తొర్రురు మండలం చెర్లపాలెం గ్రామంలో సముద్రాల యాకయ్యా కూతురి వివాహపు వేడుక తిరుమలగిరి ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన. మాజీ మంత్రి దయాకర్ రావు

## వివాహ వేడుకలో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి



తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 16
తొర్రూరు మండల కేంద్రంలోని అశ్విని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, తొర్రూరు మాజీ సర్పంచ్ పెద్దగాని సోమన్న కుమారుడి వివాహ మహోత్సవానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ..వివాహం ఒక పవిత్ర బంధం. నూతన దాంపత్య జీవితంలో వధూవరులు ఆనందంగా, సౌభాగ్యంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు..

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### మండల అధ్యక్షుడు బట్టు నాయక్



**తొలి సమయం దంతాలపల్లి ఫిబ్రవరి 16**
దంతాలపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏఎంసీ తోరూర్ వైస్ చైర్మన్ బట్టు నాయక్ పంపిణీ చేశారు. దంతాలపల్లి మండల కేంద్రంలో నెమ్మదిలావణ్య ఉప్పలయ్య 31000 రూపాయల భూతం సంతోషి శివకృష్ణ 15000 చెక్కును పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొమ్ము వాసు మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్ మండల నాయకులు మాజీ నెమ్మది ఎంపీటీసీ యాకన్న. గ్రామ పార్టీ అధ్యక్షులు.శ్రీనివాస్ రెడ్డి. ప్రధాన కార్యదర్శి అక్కెర వెంకటేశ్వర్లు. సుతరపు కృష్ణ. పులుగుజ్జ ఉప్పలయ్య. సాధు బిక్షం. సోమరపు నెహ్రూ. భూతం రామరావు. తదితరులున పాల్గొన్నారు.

# వార్డెన్ నిర్లక్ష్యంతో ఆదివాసి విద్యార్థి మృతి

**విద్యార్థి మృతిపై పూర్తి విచారణ జరపాలి...**

**నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులని వెంటనే సస్పెండ్ చేయాలి**

**-జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర డిమాండ్**

**మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం 10,లక్షలు ఎక్స్ గ్రేడ్ ప్రకటించాలి**




**వెంకటాపురం (తొలి సమయం) ఫిబ్రవరి16:**
వెంకటాపురం మండలంలోని కొమరం భీం కాలనీలో గొండ్వానా సంక్షేమ పరిషత్ అత్యవసర సమావేశంలో ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్ అధ్యక్షతన రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయిదొర పాల్గొని మాట్లాడుతూ.ఆదివాసి విద్యార్థి సోయం వినీత్ మృతి కేవలం ఉద్యోగుల నిర్లక్ష్యం వల్లే జరిగిందని ఆయన ఆరోపించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో రూపాయలు గిరిజన ఆశ్రమ పాఠశాల కోసం ఖర్చు చేసినప్పటికీ ఒక ఆదివాసీ విద్యార్థి ప్రాణాలు కాపాడడంలో విఫలమయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాజేడు మండలం పేరూరు ఆశ్రమ పాఠశాలలో గత కొన్ని రోజుల నుండి 8వ తరగతి చదువుతున్న,సోయం వినీత్ అనే విద్యార్థి జ్వరంతో బాధపడుతున్నప్పటికీ అక్కడ ఉన్న పాఠశాల వార్డెన్ అలాగే హెచ్ఎం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరించారని,కేవలం ఆశా వర్కర్ ఇచ్చిన మందులతోనే గడిపారని సరైన చికిత్స అందించలేదని ఆయన మండిపడ్డారు. ఇది కేవలం పేరూరు ఆశ్రమ పాఠశాల హెచ్ఎం మరియు వార్డెన్ ఉద్యోగుల వల్లే ఈ మృతి జరిగినట్లు ఆరోపించారు.విద్యార్థి తల్లిదండ్రులకు జ్వరం వచ్చినప్పటికీ ఎవరికీ సమాచారం ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. ఆశ్రమాలకు వచ్చే నిధులన్నీ అక్కడ ఉన్న వార్డెన్లు మరియు హెచ్ఎంలు దొడ్డిదారి పట్టిచ్చి పందికొక్కుల మేస్తున్నారని,గిరిజన విద్యార్థులకు మొండి చేయి చూపుతున్నారని ఆయన మండిపడ్డారు.8వ తరగతి చదువుతున్న సోయం వినీత్ మరణానికి హెడ్మాస్టర్ మరియు వార్డెన్ నిర్లక్ష్యం వల్లనే అని,వారిని ఉద్యోగం నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎక్స్ గ్రేడ్ 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో జిఎస్పి ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. అలాగే ఐటీడీఏ ఏటునాగారం పరిధిలో ఉన్న ఆశ్రమ పాఠశాల అన్నిటిని డిడి పర్యవేక్షించలని, డిడి పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి అనర్ధాలు దారితీస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిఎస్పి కార్యకర్తలు పాల్గొన్నారు

# మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**హనుమకొండ తొలి సమయం ఫిబ్రవరి 16:**
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోశ్కుమార్ పిలుపు మేరకు పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని ఆయన నివాసంలో వృక్షారన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ మానస పుత్రిక అయిన హరితహారంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా మార్చడం జరిగిందని తెలిపారు.గడిచిన పదేండ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు. కానీ పదేండ్లలో జరిగిన అభివృద్ధి గడిచిన సంవత్సర కాలంలో కాంగ్రెస్ పాలనలో చాలా నష్టానికి గురైందని అన్నారు.కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని ప్రజలు తెలుసుకున్నారని,కేసీఆర్ గారే మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని అన్నారు.కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.రేపు కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా పరకాల నియోజకవర్గం లోని అన్నిమండల కేంద్రాలలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించాలని,సాఆద్యమైనంత వరకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

# మురికివాడలు లేని సుందర నగరమే నా ధ్యేయం...

**ప్రజల వద్దకే వెళ్లి ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తా...**

**ప్రజలకు సుభిక్ష,సూపరిపాలన దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది...**

**పార్టీ పునర్నిర్మాణంలో అందరు పునర్ అంకితమై పని చేయాలి.**

**4వ డివిజన్ క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఎమ్మెల్యే నాయిని..**





**వరంగల్ తొలి సమయం ప్రతినిధి ఫిబ్రవరి 16:**
రెండో అతిపెద్ద రాజధానిగా ఉన్న హనుమకొండ, వరంగల్, ఖాజీపేట నగరాన్ని మురికి వాడలు లేకుండా చేయడమే ప్రధాన ధ్యేయం అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 4వ డివిజన్ పెద్దమ్మగడ్డ, జ్యోతి బసు కాలనీ, యాదవ నగర్ కాలనీలలో విసతృ పర్యటన చేశారు. ఆయా కాలనీలలో పర్యటిస్తూ ప్రజలని సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ప్రధాన సమస్యలకు శాశ్వత మార్గాలను ఏర్పాటు చేస్తామని తెలిపిన ఎమ్మెల్యే నాయిని.ప్రతి వార్డులో స్వయంగా వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజల వద్ద పాలన కొనసాగిస్తానని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సుభిక్ష సుపరిపాలన అందించడం లక్ష్యంగా ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి మంత్రివర్గం సహచర ఎమ్మెల్యేలందరం పనిచేస్తున్నామని పునరుద్ఘాటించారు. ప్రభుత్వ పథకాల అమలులో భేద తారతమ్యాలు లేకుండా ముందుకు వెళ్తున్నామని, పరిపాలనపరమైన సలహాలు ఇవ్వాల్సిన ప్రతిపక్షాలు నిత్యం ప్రజలను తప్పుదోవ పట్టించే పనిలో నిమగ్నమై ఉందని ఎద్దేవా చేశారు. నాలుగో డివిజన్ పరిధిలో ఉన్న అంతర్గత రోడ్ల నిర్మాణమైన, సైడ్ డ్రైన్ ల నిర్మాణమైన, మంచినీటి మరియు విద్యుత్ సుందరి కరణ పనులన్నింటినీ దశలవారీగా చేసి ప్రతి డివిజన్ నీ మోడల్ డివిజన్ గా అభివృద్ధి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మానంలో కూడా నాయకులు కార్యకర్తలు సమన్వయంలోపం లేకుండా చూసుకుంటూ, అంకితభావంతో పనిచేయాలని కొత్త,పాత బేధాలు లేకుండా ముందుకు వెళ్లాలని హితవు పలికారు. వార్డులో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను తుచా తప్పకుండ క్షేత్ర స్థాయిలో ఆచరకు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సీనియార్ కాంగ్రెస్ నాయకులు రాజేందర్, కుమార్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, నాయకులు తోట రమేష్, మొహమ్మద్ గౌస్, సోషల్ మీడియా మహేష్, శివ, తేజ, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాణి రుద్రమదేవి మాతృమూర్తికి మోకుదెబ్బ రమేష్ గౌడ్ నివాళులు



**నర్సంపేట తొలి సమయం ఫిబ్రవరి 16:**
నర్సంపేట పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గోగుల రాణి రుద్రమదేవి, బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. రాణా ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి జయశ్రీ అనారోగ్యంతో ఆదివారం స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జయశ్రీ పార్తీహ దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జయశ్రీ కుటుంబ సభ్యులు రాణి రుద్రమదేవి, డాక్టర్స్ గౌతమి, ప్రతాపరెడ్డి లను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సాంబయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ శీలం రాంబాబు గౌడ్, ఆరెల్లి వేణు గౌడ్,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, చుక్క అనిల్ గౌడ్ జూలూరి మణిదీప్ గౌడ్,వేణు గౌడ్,సదానందం గౌడ్, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నేత రాణి రుద్రమదేవి మాతృవియోగం

**- మెరుగైన వైద్యం అందించిన దక్కని ఫలితం - శోకసంద్రంలో కుటుంబ సభ్యులు**

**- నేడు ఉదయం10:30 గం"లకు అంత్యక్రియలు - నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాలు**

**తొలి సమయం నర్సంపేట ఫిబ్రవరి 16:**
బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గోగుల రాణి రుద్రమదేవి, బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రానా ప్రతాప్ రెడ్డి తల్లి జయశ్రీ కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఉంటుంది. ఆమెకు హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించినప్పటికీ ఆరోగ్యం సహకరించగా శనివారం అస్వస్థకు గురి కావటంతో నిమ్స్ డైరెక్టర్ బీరప్ప మెరుగైన వైద్యం అందించినప్పటికీ ఫలించలేదు. జయశ్రీ నిమ్స్ ఆసుపత్రిలోనే ఆదివారం తుది శ్వాస విడిచారు. దీంతో ఒక్కసారిగా ఆ కుటుంబం అంత దుఃఖసాగరంలో మునిగిపోయింది. అనంతరం మృతి చెందిన జయశ్రీ ఫార్థిమదేహాన్ని స్వగ్రామైన వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణానికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం 10:30 గంటలకు ఘనంగా జయశ్రీ అంతక్రియలు జరగనున్నాయి.. బిజెపి నేతలతో పాటు ప్రజా సంఘాల నేతలు స్వర్గస్తులైన జయశ్రీకి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పిస్తున్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నేత, ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తో పాటు పలువురు నేతలు నివాళు లర్పించారు.



# నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ మంత్రి రెడ్డి నాయక్



**తొలి సమయం దంతాలపల్లి ఫిబ్రవరి 16**
దంతాలపల్లి మండల కేంద్రంలో వెంకటేశ్వర గార్డెన్ లో పెద్ద ముప్పారం గ్రామానికి చెందిన గంగరబోయిన వెంకన్న సాలమ్మ గార్ల తృతీయ పుత్రిక వివాహ వేడుక జరిగినది. ఈ వివాహానికి మాజీ మంత్రి డోర్నకల్ మాజీ శాసన సభ్యుడు ధరం సోత్ రెడ్యా నాయక్ హాజరై నూతన వధూవరులను శివాని- సంపత్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101